క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం



ఆలయ ట్రస్టు సభ్యులకు నగదు అందజేస్తున్న దాత నానిబాబు

చీపురుపల్లి: పట్టణంలో కనకమహాలక్ష్మి అమ్మ వారి దేవస్థానం సమీపంలో చేపడుతున్న హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి స్థానిక కొత్తగవిడివీధికి చెందిన వై.నాని బాబు, రాణీశ్రీ దంపతులు రూ.75 వేల ఆర్థిక సహాయం చేశారు. ఆలయ ట్రస్టు సభ్యులకు దాత తన నివాసం వద్ద బుధవారం నగదు అందజేశారు. ట్రస్టు సభ్యులు అప్పికొండ ఆదిబాబు, ఎస్.వి.జి.శ్రీనివాసరావు, గంట్యాడ విష్ణుమూర్తి, దిలీప్‌కుమార్ ధనూకా, గురుస్వామి గుడ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విత్తన శుద్ధితో తెగుళ్ల నివారణ



రైతులతో విత్తన శుద్ధి చేయిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

గంట్యాడ: విత్తన శుద్ధితో తెగుళ్లను నివారించవచ్చని ప్రకృతి వ్యవసాయ విభాగం గంట్యాడ ఇన్‌చార్జి వర్రి గాయత్రి అన్నారు. కొత్తవెలగాడ గ్రా మంలో రైతులకు వరి విత్తన శుద్ధిపై బుధవారం అవగాహన కల్పించారు. వరి విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేయించారు. ఈసందర్భం గా ఆమె మాట్లాడుతూ విత్తనశుద్ధి చేయడం వల్ల నారు ద్వారా పంటకు సంక్రమించే తెగుళ్లను ముందుగానే నివారించవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కె.జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈఓ-2 గంగరాజు

జామి: మండలంలోని చిల్లపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను ఎంఈఓ-2 గంగరాజు బుధవారం పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థుల నోట్ బుక్స్ పరిశీలించి, వారి విద్యాసామర్థ్యాన్ని పరీక్షించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



రికార్డులు పరిశీలిస్తున్న ఏడీఏ విజయ

శృంగవరపుకోట: పట్టణంలోని పలు ఎరువుల దుకాణాల్లో కొత్తవలస సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు(ఏడీఏ) విజయ బుధవారం తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో రికార్డులు, ఎరువులు, విత్తనాల నిల్వలను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు విక్రయాలు చేపట్టాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. విక్రయాలు, స్టాక్‌కు సంబంధించిన రికార్డులు సక్రమంగా లేకపోవడంతో కోరమండల్, శ్రీ బాలాజీ ట్రేడర్స్ దుకాణాల్లో విక్రయాలు నిలిపివేయాలని ఆదేశించారు. అలాగే మండలంలోని గోపాలపల్లిలో ఏఓ రవీంద్ర ఆధ్వర్యంలో కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు జారీ చేశారు.

హెల్మెట్ తప్పనిసరి



వాహన తనిఖీలు చేస్తున్న ఎస్ఐ భాస్కరరావు

గుర్ల: ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ భాస్కరరావు అన్నా రు. మండల కేంద్రంలో పోలీస్ సిబ్బందితో కలిసి బుధవారం వాహన తనిఖీలు చేశారు. లైసె న్స్, వాహనాల పత్రాలు లేని వారిపై కేసులు నమోదు చేశారు. మైనర్లకు వాహనాలు ఇస్తే సంబంధిత యజమానిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందేనని అన్నారు.

సీసీఆర్సీతో బహుళ ప్రయోజనాలు



జామి: జామిలో కౌలు రైతులుకు గుర్తింపు కార్డులు అందజేస్తున్న ఏఓ కిరణ్‌కుమార్



కొత్తవలస: తలారి గ్రామంలో మహిళా రైతుకు సీసీఆర్సీ అందజేస్తున్న తహసీల్దార్ ప్రసాదరావు



బొండపల్లి: గరుడుబిల్లిలో సీసీఆర్సీలు పంపిణీ చేస్తున్న ఏఓ మల్లికార్జునరావు, స్థానిక నాయకులు

కొత్తవలస: పంటసాగుదారు హక్కు ధ్రువీకరణ పత్రాల(సీసీఆర్సీ)తో అనేక ప్రయోజనాలు ఉన్నాయని, కౌలు రైతులంతా ఈకార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ డి.ప్రసాదరావు సూచించారు. మండలంలోని ఖాసాపేట, కొట్యాడ, తలారి, వీరభద్రపేట గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో సీసీఆర్సీల(క్రాప్ కల్టివేటెడ్ రైట్స్ కార్డు) మంజూరుపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ కౌలుకు భూమి ఇచ్చే రైతు, కౌలుకు తీసుకున్న రైతులకు సీసీఆర్సీలపై అవగాహన కల్పిస్తున్నా మని చెప్పారు. ఈనెల 10వ తేదీ వరకు ఈకార్డులు జారీ చేయ నున్నామని, కార్డు మనుగడ 11నెలల పాటు ఉంటుందని వివరించారు. ఈకార్డు తీసుకున్న కౌలు రైతులు బ్యాంకుల్లో వ్యవసాయరుణాలు, ప్రభుత్వం రాయితీపై అంద జేసే విత్తనాలు పొందవచ్చని, పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవచ్చని తెలిపారు. ఏఓ స్వాతికుమారి, టీడీపీ నాయకులు గుమ్మడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ కౌలు కార్డులు

బొండపల్లి: అర్హత ఉన్న కౌలు రైతులందరికీ సీసీఆర్సీలు మంజూరు చేస్తామని ఏఓ పి.వి.మల్లికార్జునరావు తెలిపారు. మండలంలోని అంబటివలస, గరుడుబిల్లి రైతు సేవా కేంద్రాల్లో బుధవా రం గ్రామసభలు నిర్వహించారు. సీసీఆర్సీల(క్రాప్ కల్టివేటెడ్ రైట్స్ కార్డు) మంజూరు, వాటి వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. పలువురు రైతులకు కౌలు కార్డులు అందజేశారు. గ్రామ సర్పంచ్ బొద్దల కృష్ణవేణి, నాయకులు బొద్దల చిన్నంనాయుడు, కొండపల్లి సురేష్, ఏఈఓ సంతోష్‌కుమార్, వీఏఏలు పాల్గొన్నారు.

సద్వినియోగించుకోండి

జామి: అర్హులైన కౌలు రైతులంతా పంటసాగుదారు హక్కు కార్డులు (సీసీఆర్సీ) పొందాలని ఏఓ కిరణ్‌కుమార్ సూచించారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో కౌలు రైతులకు బుధవారం అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీఆర్సీలతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని కౌలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. సీసీఆర్సీలకు ఎవరు అర్హులు, వాటి కాలపరిమితి, జారీ చేసే విధానం తదితర అంశాలను వివరించారు. అనంతరం పలువురు రైతులకు కార్డులు అందజేశారు. రెవెన్యూ, వ్యవసాయశాఖ సిబ్బంది, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

అర్హులను గుర్తించండి

దత్తిరాజేరు: మండలంలోని అన్ని గ్రామాల్లో కౌలు గుర్తింపు కార్డులు కావాల్సిన రైతులను వీఆర్‌ఓలు, వీఏఏలు గుర్తించాలని ఏఓ అనురాధ బుధవారం ఓ ప్రకటనలో సూచించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అర్హులను గుర్తించి వారికి తహసీల్దార్ కార్యాలయం ద్వారా కార్డులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్డుల ద్వారా కౌలు రైతులు ప్రభుత్వం అందించే, రాయితీలు, రుణాలు పొందవచ్చని తెలిపారు.

సమన్వయంతో విధులు నిర్వర్తించాలి



విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కళావెంకటరావు

చీపురుపల్లిరూరల్(గరివిడి): అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, ప్రజాసమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అధికారులకు సూచించారు. గరివిడి మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనం దున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వ్యాధుల బారిన పడకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఖరీఫ్ సీజన్ ఆరంభమై నందున రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువులు,విత్తనాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తోటపల్లి సాగునీటి కాలువ తుప్పలతో అధ్వానంగా ఉందని, కాలువలో తుప్పలను తొలగించేందుకు రూ.20లక్షలు కేటాయిస్తున్నామని చెప్పారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు అందజేశారు. ఎంపీడీఓ మదుసూధనరావు, టీడీపీ నాయకులు పైల బలరాం, బలగం వెంకటరావు, సారిపాక సురేష్, కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు పాల్గొన్నారు.

బాబాల ఆశ్రమాలపై నిఘా పెంచాలి

చీపురుపల్లి: బాబాల పేరుతో ఆశ్రమాలు నిర్వహిస్తూ అమాయక ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్న వారిపై నిఘా పెంచి కఠిన చర్యలు తీసుకోవాలని మండల బీజేపీ అధ్యక్షుడు ఇప్పిలి నీలకంఠం డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కొన్నేళ్ల క్రితం తండేరా బాబా, ఇప్పుడు భోలే బాబా వల్ల ఎంతో మంది అమాయక ప్రజలు బలయ్యారని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు ఎన్ని చూడాల్సి వస్తుందోనని పేర్కొన్నారు. ఈ బాబాలు అమాయక ప్రజల మానసిక బలహీనతలతో ఆడుకుంటున్నారని, ధన, మాన, ప్రాణాలను హరిస్తుంటే ప్రభుత్వాలు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఇంతవరకు మూసుకున్న కళ్లను తెరిచి బాబాల ఆశ్రమాలపై నిఘా పెంచి అమాయక ప్రజలను కాపాడాలని కోరారు.

సర్వే, రికార్డుల నిర్వహణపై అవగాహన అవసరం



సర్వేయర్లతో సమావేశమైన జిల్లా భూసర్వే ఏడీ త్రివిక్రమరావు

కొత్తవలస: భూసర్వే, రికార్డుల నిర్వహణపై గ్రామ సచివాలయ సర్వేయర్లు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని జిల్లా భూసర్వే సహాయ సంచాలకులు(ఏడీ) టి.త్రివిక్ర మరావు అన్నారు. స్థానిక ఎన్‌జీఓ భవనంలో జామి, కొత్తవలస, వేపాడ, లక్కవరపుకోట మండలాల గ్రామ సచివాలయ, మండల సర్వేయర్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. సచివాలయ సర్వేయర్లు నిర్వహిస్తున్న పలు రకాల రికార్డులను పరిశీలించి సూచనలు, సలహాలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేయర్లు తమ దిన చర్య రికార్డును తప్పనసరిగా నిర్వహించాలని, ఆ రికార్డులే పనితీరుకు కొలమానమన్నారు. అలాగే భూసర్వే కోసం వచ్చిన దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలని సూచించారు. సర్వే పరిశీలకులు టి.యజ్ఞేశ్వరరావు, ఉప పరిశీ లకులు బి.ఎన్.ఎస్.ప్రసాద్, ఏ.మన్మధరావు, జామి, కొత్తవలస, వేపాడ, లక్కవరపుకోట మండల సర్వేయర్లు గంగాధర్, జి.రాము, అప్పలనాయుడు, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

మెటల్‌రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు



రోడ్డు నిర్మాణానికి పరిశీలన చేస్తున్న పంచాయతీరాజ్ ఏఈ ఆలీ, తదితరులు

వేపాడ: మండలంలోని శింగరాయి గ్రామం నుంచి కోమటి చెరువు మీదుగా ఆతవ గ్రామానికి మెటల్ రోడ్డు నిర్మించేందుకు ప్రతిపాదనలు చేశామని పంచాయతీరాజ్ ఏఈ మహ్మద్ ఆలీ తెలిపారు.కలెక్టర్ ఆదేశాలమేరకు శింగరాయి రామ కోవెల నుంచి ఆతవ గ్రామానికి సుమారు 1.05 కిలో మీటర్ల మేర మెటల్ రోడ్డు నిర్మాణానికి బుధవారం పరిశీలించారు. రూ. 20 లక్షల నిధులు అవసరమని ప్రతిపాదన లు ఉన్నతాధికారులకు పంపించామని ఏఈ తెలిపారు. సామాజిక కార్యకర్త అప్పారావు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ లీల, వర్క్ ఇన్‌స్పెక్టర్ కుమార్ పాల్గొన్నారు.

బస్సు సర్వీసు పునరుద్ధరణ



బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

శృంగవరపుకోట/జామి: ఎస్.కోట నుంచి కొట్యాడ,తలారీ, కిర్ల మీదుగా విజయనగరానికి బస్సు సర్వీసును ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి కిర్ల గ్రామంలో బుధవారం పునఃప్రారంభించారు. బస్సు సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని ఎమ్మెల్యే సూచించారు. డిపో మేనేజర్ రమేష్ బస్సు సర్వీసు వేళలను వివరించారు. నాయకులు వర్మరాజు, బండారు పెదబాబు, ఈశ్వరరావు, వర్రి రమణ, దాసరి చినసత్యం, పత్రి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆశీల వేలం పాట వాయిదా



వేలం పాట నిర్వహిస్తున్న ప్రజా ప్రతినిధులు,అధికారులు

గజపతినగరం: స్థానిక గ్రామ పంచాయతీలో రోజు వారీ మార్కెట్‌లో ఆశీల వసూళ్లకు బుధవారం నిర్వహించిన వేలం పాట వాయిదా పడింది. ప్రభుత్వం నిర్దేశించిన మొత్తం రూ.3.08 లక్షలు కాగా రూ.1.50 లక్షలకే పాటదారులు వేలం పాడడంతో వేలాన్ని రద్దు చేశామని, గురువారం మళ్లీ నిర్వహిస్తామని సర్పంచ్ నరవ కొండమ్మ,పంచాయతి కార్యదర్శి రమణ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయ సీనియర్ పరిపాలన అధికారి పి.సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

స్టూడెంట్ కిట్ల పంపిణీ



లక్కవరపుకోట: కేజీబీవీలో విద్యార్థినులకు స్టూడెంట్ కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి



బొండపల్లి: నెలివాడ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు అందజేస్తున్న సర్పంచ్ కీర్తి

లక్కవరపుకోట: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో విద్యార్థినులకు ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి బుధవారం స్టూడెంట్ కిట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాభి వృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. జిల్లాలో కేజీబీవీ పాఠశాలల్లో ప్రవేశాల కు మంచి డిమాండ్ ఉందని, అందుకు తగ్గట్లు సౌకర్యాలను మరింత మెరుగుపరు స్తామన్నారు. ఎస్.కోట,జామి మండలాల్లో మోడల్ స్కూళ్లు, ఎస్.కోటలోని కేజీబీవీ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ఎంఈఓ సీహెచ్.కూర్మారావు మాట్లాడు తూ మండలంలో ఈ ఏడాది 3,226 మంది విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు వచ్చాయని చెప్పారు. రాష్ట్ర పరిశీలకులు దండేపాల్, ఎంఈఓ బి.శ్రీనివాసరావు, తహసీల్దార్ డి.ప్రసాదరావు, కేజీబీవీ ఎస్ఓ ప్రవీణ, మాజీ జెడ్పీటీసీ కొర్లె ఈశ్వరరావు, నాయకులు మల్ల రామకృష్ణ,కొటాన విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఎస్.కోటలో..

శృంగవరపుకోట: స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి బుధవారం స్టూడెంట్ కిట్లు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చుకుని, చక్కగా చదువుకోవాలని సూచించారు. వైస్ ఎంపీపీ సుధారాణి, ఎంపీపీ సోమేశ్వరరావు, సర్పంచ్ గనివాడ సంతోషికుమారి, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, ఎంపీటీసీలు దేవి, సింహాచలం, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ గోవింద, తదితరులు పాల్గొన్నారు.

నెలివాడలో...

బొండపల్లి: మండలంలోని నెలివాడ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ తాళ్లపూడి కీర్తి బుధవారం స్టూడెంట్ కిట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ స్కూళ్లల్లో అన్ని వసతులు ఉన్నందున విద్యార్థుల అడ్మిషన్‌లు పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విత్తన ఎంపిక కీలకం



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ లక్షణ్

దత్తిరాజేరు: సాగులో విత్తన ఎంపిక అత్యంత కీలకమని విజయనగరం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మ ణ్ అన్నారు. రిలయన్స్ ఫౌండేషన్, ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో వంగర గ్రామంలో రైతులకు వరి, పత్తి పంటల సాగుపై బుధవారం అవగాహన కల్పించారు. వరి, పత్తి విత్తనాల ఎంపిక, కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. మంచి విత్తనాలు చీడపీడలను తట్టుకోవడంతో పాటు అధిక దిగుబడులు ఇస్తాయని అన్నారు. వరి నారుమడి తయారీ నాట్లు వేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలను వివరించారు. వర్షాలు కురిసేటప్పుడు పత్తి చేనులో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. రిలయన్స్ ప్రతినిధులు తిరుమలరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ర్యాంకర్లకు అభినందన



రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ కృష్ణాజీ, అధ్యాపకులు

చీపురుపల్లి: ప్రభుత్వ కళాశాలలో చదివి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని స్థానిక ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.కృష్ణాజీ విద్యార్థులకు సూచించారు. ఇదే కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి ఇటీవల వెలువడిన ఏపీపీజీసీఈటీ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎస్సీ గణితం విభాగంలో ముగడ విజయలక్ష్మి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంక్, భౌతికశాస్త్రం విభాగంలో దమరసింగి గాయత్రి 67వ ర్యాంక్, వృక్షశాస్త్రం విభాగంలో కె.రమాదేవి 45వ ర్యాంక్, బి.భవాని 29వ ర్యాంక్, ఆర్.శిరీష 147వ ర్యాంక్, జి.రామలక్ష్మి 332వ ర్యాంక్, జంతుశాస్త్ర విభాగంలో జె.నవ్య 98వ ర్యాంకు సాధించారని చెప్పారు. తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు మూడేళ్లు ఎంతో కష్టపడి చదవడంతోనే ఇలాంటి ఫలితాలు వచ్చాయని, వారిని మిగిలిన విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని భవిష్యత్‌లో వారికి మించిన ర్యాంకులు సాధించాలని కోరారు. కళాశాలలో అన్ని సబ్జెక్టులకు శాశ్వత అధ్యాపకులు ఉన్నారని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధ్యాపకులు కె.రమేష్‌కుమార్, పి.మల్లేశ్వరరావు, ఏ.చంద్రమౌళి, వై.విజయభారతి, కె.జ్వాలాముఖి, బి.విజయేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం



రాచకిండాంలో ప్రచారం చేస్తున్న ప్రబోధ సేవా సమితి సభ్యులు

బొండపల్లి: మండలంలోని రాచకిండాం, చామలవలస,రయింద్రం,గొల్లుపాలెం గ్రామాల్లో ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞానవేదిక విజయనగరం కమిటీ సభ్యు లు త్రైతసిద్ధాంత భగవద్గీతపై బుధవారం ప్రచారం నిర్వహించారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకుని వారికి సేవ చేయాలన్నదే భగవద్గీత ప్రధాన సారాంశమని సభ్యులు తెలిపారు. సర్వమతాలను గౌరవించడంతో పాటు, హిందూ ధర్మాన్ని, సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. జీవా త్మ, ఆత్మ, పరమాత్మల విషయాన్ని శాస్త్రీయంగా తెలుసుకోవడానికి భగవంతుడు అందించిన ఏకైక జ్ఞానమార్గం భగవద్గీత అని వివరించారు. ప్రబోధ సేవా సమితి విజయనగరం జిల్లా కమిటీ అధ్యక్షుడు శంకరరావు, సభ్యులు ప్రసాద్, రాజప్పడు, పుణ్యవతి, కృష్ణవేణి, మీనా తదితరులు పాల్గొన్నారు.

టీచ్ టూల్స్ శిక్షణ పరిశీలన



మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకులు దండేపాల్

లక్కవరపుకోట: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు స్థానిక మోడల్ స్కూల్‌లో బుధవారం నిర్వహించిన టీచ్ టూల్స్ (బోధనా తులమానం) శిక్షణ ను రాష్ట్ర పరిశీలకులు దండేపాల్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల్లో బోధనా నైపుణ్యాభివృద్ధి పెంపొందించి విద్యార్థుల్లో అభ్యసన ప్రక్రియ మెరుగుపరిచేందుకు ఈశిక్షణ ఇస్తున్నామని చెప్పారు.శిక్షణ పొందిన ఉపాధ్యాయులు వారికి కేటాయించిన పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయుల బోధనను పరిశీలించాల్సి ఉంటుందన్నారు.ఆయన వెంట జిల్లా అకడమిక్ అధికారి బి.ప్రసాద్‌రావు, జిల్లా పరిశీలకులు రమేష్‌బాబు, ఎంఈఓలు కూర్మారావు, శ్రీనివాసరావు,పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ం

ఉపాధ్యాయులకు సన్మానం



ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని కొండపాలెం ఉన్నత పాఠశాలలో ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులు మర్రాపు అప్పారావు, బోని లక్ష్మీదేవిని హెచ్‌ఎం ఎం.నిర్మల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయుల సేవలను హెచ్‌ఎం, తోటి ఉపాధ్యాయులు కొనియాడారు. ఉపాధ్యాయిని బోని లక్ష్మీదేవి స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేశారు. ఎంఈఓలు పి.రామారావు, డి.అప్పన్న, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌తో ముప్పు



ప్లాస్టిక్ వినియోగం వద్దు అంటూ విద్యార్థుల ప్రదర్శన

శృంగవరపుకోట: ప్లాస్టిక్ వినియోగంతో మానవాళికి, జీవరాశులకు ముప్పు పొంచి ఉందని, ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేద్దామని స్థానిక కౌముది గ్లోబల్ స్కూల్ ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని కౌముది గ్లోబల్ స్కూల్‌లో బుధవారం నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, పర్యావరణంపై వాటి ప్రభావం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మార్పుకోసం కట్టుబడి ఉందాం, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధిద్దాం అంటూ నినాదాలు చేశారు. అనంతరం విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగం వద్దు అంటూ ప్రదర్శనలు చేశారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

శృంగవరపుకోట: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో) ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో జియో వ్యవస్థాపకులు బి.రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.